**పత్రికాప్రకటన** **కాకినాడ, ఏప్రిల్ 9, 2018.**

తూర్పు గోదావరి జిల్లాలోని ట్రాన్స్‌జండ్‌లకు ప్రతీ నెల 1500/- రూపాయలు పింఛన్ చెల్లించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

సోమవారంనాడు మీ-కోసం కార్యక్రమంలో భాగంగా కలక్టరేట్ కోర్టు హాలులో 23 మంది ట్రాన్స్‌జండర్స్‌లకు ఒక్కొక్కరికి 1500/- రూపాయలు చొప్పున పింఛన్‌ను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ప్రప్రథమంగా అందజేశారు. ఈ సందర్భంగా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని ట్రాన్స్‌జండర్స్‌లకు ఈ నెలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి అర్హులైన వారికి వైద్య ధృవపత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ట్రాన్స్‌జండర్‌లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య ధృవపత్రాలు పొందాలని, వైద్య ధృవపత్రం పొందిన ప్రతీ ఒక్కరికి ప్రతీ నెల 1500/-రూపాయలు చొప్పున ఫించన్ చెల్లించడం జరుగుతుందని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, డిఆర్‌డిఏ పిడి ఎస్.మల్లిబాబు, ఐసిడిఎస్ పిడి సీతామహాలక్ష్మి, డ్వామా పిడి జి.రాజకుమారి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఇ.వసంతలక్ష్మి, మహిళాధికారులు, డిఆర్‌డిఏ ఏపిఓ ఎం.సోమేశ్వరరావు, ట్రాన్స్ జండర్‌లు పాల్గొన్నారు.